31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

ఆదివారం 10 మే 2026 పేజీలు : 8

## తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

**-అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి**

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9** : తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని, అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. ధర్మపురి మండలం పెద్ద నక్కల పేట, దోనూరు, తిమ్మాపూర్ గ్రామంలో ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా -2లో

# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

**రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ముత్తారం) మే 9 :** రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి అని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు. ఈ మేరకు శనివారం ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ లో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మానసిక ప్రశాంతత కొరకు భగవన్ నామ స్మరణ చేయాలని, రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలిపారు శనివారం రోజున మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో శ్రీ జమదగ్నిముని సమేత రేణుక ఎల్లమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట లో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబును గ్రామస్తులు ఆలయ అర్చకులు వేదమంత్రచనాలతో ఆహ్వానించారు. మంత్రి శ్రీధర్ బాబు ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంటింటి ఇంటర్నెట్ అందించాలని ఉద్దేశంతో మూడు గ్రామాలను ఎంపిక చేయగా మంథని నియోజకవర్గంలో అడవి శ్రీరాంపూర్ గ్రామాన్ని ఎంపిక చేసి ఇంటింటికి ఇంటర్నెట్ సౌకర్యాన్ని కల్పించడం జరిగిందన్నారు ఏఐ టెక్నాలజీతో పాఠశాలలో విద్యాబోధన జరుగుతుందని అన్నారు అడవి శ్రీరాంపూర్ గ్రామ అభివృద్ధి కొరకు స్థానిక నాయకులు ప్రత్యేక చొరవ చూపుతున్నారని ఈ సందర్భంగా వారిని అభినందించారు ముత్తారం మండలానికి రహదారుల సౌకర్యం మెరుగు పరచడం జరిగిందని అన్నారు మంథని నుండి ఓటేడ్ వరకు నాలుగు లైన్ల రహదారిని వేయడం జరుగుతుంది అన్నారు అడవి శ్రీరాంపూర్ నుండి ఖమ్మం పల్లి మీదుగా మంథని వరకు రోడ్డును నిర్మించడం జరిగిందని అన్నారు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో కొంతమందికి అసౌకర్యం కలిగిన ప్రజల సౌకర్యార్థం అభివృద్ధి పనులు చేయక తప్పదని అన్నారు అడవి శ్రీరాంపూర్ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలోనే అభివృద్ధి పనులు వేగవంతమైన అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం దూసుకుపోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ మాజీ జెడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఎస్ఎస్ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య పార్టీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గోవిందుల పద్మ గ్రామ సర్పంచ్ కొట్టే అన్నపూర్ణ ఉపేందర్ మాజీ ఎంపీటీసీ దొడ్డ గీతారాణి మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాషా మండలం సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

**సొంత ఇంటి కల నెరవేరేలా**

## ప్రభుత్వం కృషి చేస్తోంది



**చురకలు విలేకరి,రాయికల్, మే 9:** పేద ప్రజలకు గౌరవప్రదమైన సొంత ఇంటి కల నెరవేరేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. శనివారం రాయికల్ మండలంలోని ఆలియా నాయక్ తండా గ్రామానికి చెందిన లావుడ్యా కైక తార్య నాయక్ దంపతుల ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించి చీరలు కానుకగా అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల ద్వారా ఎన్నో కుటుంబాలకు శాశ్వత నివాసం లభించిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి సంతోష్, ఉప సర్పంచ్ గణేష్, ఎంపీఓ సుష్మ ,ఆత్మ చైర్మన్ కాటిపల్లి గంగారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,సర్పంచ్ లు రాజేష్, తిరుపతి,మాజీ ఎంపిపి లావుడ్యా సంధ్యారాణి సురేందర్ నాయక్,మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రావు, నాయకులు కోల శ్రీనివాస్, రాజారెడ్డి,ఎంఎ ముఖీద్, రాగి శ్రీనివాస్,వెంకటేష్,మాజీ సర్పంచులు,వార్డు సభ్యులు అధికారులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ గణనలో అందరూ పాల్గొనాలి

**జగిత్యాల కలెక్టర్ బి.సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 9:** స్వీయ జనగణనలో నేడు ఒక్క రోజే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ఆన్లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు. ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. ఆన్లైన్లో వెబ్ సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు. గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయ గణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టం చేశారు.జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన, అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు. దేశ ప్రణాళిక, భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు. జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు. ఈ వివరాలు -2లో

**కరడుగట్టిన కాంగ్రెస్ నేత 'జాలి'కి**

# నామినేటెడ్ పదవి దక్కేనా?




**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్) :** ఆయన ఓ కరుడుగట్టిన కాంగ్రెస్ నేత. కానీ తను ఒక నాయకుడని ఎప్పుడు అనుకోడు. కాంగ్రెస్ పార్టీ కోసం ఒక కార్యకర్తలా పనిచేస్తాడు. ఏ అంశంపై నైనా అనర్గళంగా మాట్లాడగలడు. కాంగ్రెస్ పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా అక్కడ ప్రత్యక్షమైతాడు. ఆయనకు రాష్ట్ర జాతీయస్థాయి నేతలతోనూ సంబంధాలు ఉన్నాయి. ఆయనే హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామానికి చెందిన జాలి కమలాకర్ రెడ్డి. ఉన్నత విద్యావంతుడైన జాలి కమలాకర్ రెడ్డి విద్యార్థి దశ నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. పార్టీ అధికారంలో లేని సమయంలోనూ అంకితభావంతో నిబద్ధతతో పార్టీ కోసం పనిచేశాడు. రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో క్రియాశీలకంగా పనిచేశాడు. అలాగే జాతీయ స్థాయి నేతలు కేసి వేణుగోపాల్, మీనాక్షి నటరాజన్ వంటి వారితో కూడా సంబంధాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోను కలిసి పలు కార్యక్రమాల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. హుజరాబాద్ నియోజకవర్గానికి చెందినప్పటికీ జాలి కమలాకర్ రెడ్డి హనుమకొండ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గాల్లోనూ క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్ళు పూర్తయింది. అయితే ప్రభుత్వం ఇప్పటివరకు నామినేటెడ్ పదవులను నామమాత్రంగానే ఇచ్చింది. తాజాగా పార్టీలో కష్టపడి పనిచేస్తున్న వారికి నామినేటెడ్ పదవులను ఇవ్వడం ప్రారంభమైంది. రెండు రోజుల క్రితం పలు కార్పొరేషన్లకు, సంస్థలకు నామినేటెడ్ పోస్టులను ప్రభుత్వం ప్రకటించింది. అయితే -2లో

## ఘనంగా స్వామివారి మాస కళ్యాణం



**చురకలు ప్రతినిధి,కమాన్‌పూర్ మే 9 :** కమాన్ పూర్ మండల కేంద్రంలోని శ్రీ ఆది వరహస్వామి వారి మాస కల్యాణ వేడుకలు శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఆదివరాహస్వామి క్షేత్రం ఆవరణలో శనివారం స్వామి వారి మాస కళ్యాణ మహోత్సవం కార్యక్రమం కన్నుల పండువగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వేద మంచోత్సవాల మధ్య మాస కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివరాహస్వామి దేవస్థానం చైర్మన్ ముస్త్యాల దామోదర్ తో పాటు డైరెక్టర్లు, బాద్రపూ శంకర్, కొంతం శ్రీనివాస్, బొజ్జ సతీష్ పూజారులు రామా ఆంజనేయులు, భక్త జనులు పాల్గొన్నారు.

## వివాహా మహోత్సవాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**-నూతన వధూవరులను ఆశీర్వదించిన కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 09 :** ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామానికి చెందిన ఏఎంసి డైరెక్టర్ శెట్టిపల్లి బాలయ్య స్వప్నల కుమార్తె భవితకు నాగరాజుతో శనివారం జరిగిన వివాహ వేడుకల్లో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించినారు,నిండు నూరేళ్ల చిలుకా గోరింకల చిరకాలం కలిసి జీవించాలని వారు ఆకాంక్షించారు.ఈ వివాహ మహోత్సవ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ షేక్ సభేరా బేగంగౌస్ వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి,మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి సర్పంచుల పోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య సర్పంచులు సిరం నాగరాజు యాదవ్ వెంకట్ రెడ్డి బాపురెడ్డి,కిషన్ ముదిరాజ్,ఉప సర్పంచ్ రవీందర్ గుప్తా మాజీ సర్పంచ్ ముక్క శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిదర్ రెడ్డి బండారి బాల్రెడ్డి జనార్ధన్ సంతోష్ మాదాసు బాబు మెండే శ్రీనివాస్ యాదవ్ షకీల్ తదితరులు నూతనవధూవరులను ఆశీర్వదించారు.

## కేంద్ర ప్రభుత్వం మోడీ అమీషా జాతీయ ద్రోహులు

**-సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 09 :** కేంద్ర ప్రభుత్వం మోడీ అమీషా జాతీయ ద్రోహులని దళిత వర్గానికి చెందిన తమిళనాడు టీవీ కె ముఖ్యమంత్రి కి మెజార్టీ ఉన్న కావాలని మనువాద బ్రాహ్మణిజం అమిత్ షా చేస్తున్న నాటకం లో భాగమేనని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం అన్నారు.సముద్ర లింగాపూర్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ గంగ సాయవ్వ రాజారాం మాట్లాడుతూ దీనిని మొత్తం ఇంటర్నేషనల్ గా దళిత వర్గాలు ఖండిస్తున్నాయన్నారు మరి అన్ని రాజకీయ పార్టీలు బిజెపి తప్ప ఖండిస్తున్నాయని ఇది రాష్ట్రానికి అవమానకరమైన రోజు తమిళనాడు ప్రజలు ఇప్పటికైనా చైతన్యమై భారతీయ జనతా పార్టీ నాయకులను ఎక్కడున్న తరిమికొట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

## ముగిసిన 'సూపర్ సమ్మర్' కంప్యూటర్, ఏఐ & రోబోటిక్స్ సమ్మర్ క్యాంప్




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, మే 9 :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు భవిష్యత్ సాంకేతిక నైపుణ్యాలను అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన 'సూపర్ సమ్మర్ - కంప్యూటర్, ఏఐ & రోబోటిక్స్ సమ్మర్ క్యాంప్' విజయ వంతంగా ముగిసింది.వారం రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జిల్లా వ్యాప్తంగా నాలుగు కేంద్రాల్లో సుమారు 350మంది విద్యార్థులకు ఈ శిక్షణ అందించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మార్గదర్శకత్వంలో,ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రోత్సాహంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.టి-ఫైబర్ తన టి-నెక్స్ట్ సేవా విభాగం ద్వారా, సూపర్ టీచర్ ఎడ్యు రిఫార్మ్స్ భాగస్వామ్యంతో, జిల్లా యంత్రాంగ సహకారంతో కార్యక్రమాన్ని అమలు చేసింది.ఈ కార్యక్రమానికి ఆద్యుడు ఆదవి శ్రీరాంపూర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ తొలి గ్రామీణ ఏఐ ల్యాబ్. అక్కడి జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు పెర్ప్లెక్సిటీ ఏఐ,గూగుల్ జెమినీ వంటి ఆధునిక ఏఐ టూల్స్‌పై అవగాహన కల్పించారు.పైలట్‌ప్రాజెక్ట్ విజయవంతం కావడంతో, జిల్లా కలెక్టర్ దీన్ని సమగ్ర సమ్మర్ క్యాంప్ రూపంలో విస్తరించారు. 2026--27 విద్యా సంవత్సరంనుంచి ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా ఏఐ ఆధారిత విద్యను ప్రవేశపెట్టే అవకాశాల ను పరిశీలిస్తున్నారు.రామగుండం కేంద్రంలో నిర్వహించిన శిక్షణకు విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపారు. కొంతమంది విద్యార్థులు దూర ప్రాంతాల నుంచి ప్రతిరోజూ హాజరై శిక్షణ పొందారు.కంప్యూటర్ ప్రాథమికాలు,టైపింగ్ నైపుణ్యాలు, సిస్టమ్ హ్యాండ్లింగ్,డ్రాయింగ్, ప్రెజెంటేషన్లు,యానిమేషన్లు, ఏఐ వినియోగాలు,రోబోటిక్స్ మోడల్ తయారీ వంటి అంశాలపై ప్రాక్టికల్ శిక్షణ ఇచ్చారు.'మూన్ ల్యాండర్' ప్రదర్శనతో పాటు బృందాల వారీగా వినూత్న ప్రాజెక్టులు రూపొందించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా విద్యార్థుల ప్రాజెక్ట్ ప్రదర్శన,సర్టిఫికెట్‌ల పంపిణీ నిర్వహించారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆధునిక సాంకేతిక విద్యను చేరువ చేసి డిజిటల్ అంతరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందని అధికారులు అభినందించారు.జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థి బృందాల మధ్య మే 26న పెద్దపల్లి కలెక్టరేట్‌లో పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో విద్యార్థులు తమ వినూత్న ప్రాజెక్టులను ప్రదర్శించనున్నారు.టి-ఫైబర్ మేనేజింగ్ డైరెక్టర్ వేణు ప్రసాద్ పన్నేరు పర్యవేక్షణ లో ఈ నెల రోజుల కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. టి-ఫైబర్ అమలు బృందానికి జె.ఎస్. రాహుల్ ఇన్‌ఛార్జి అధికారిగా వ్యవహరించారు.శిక్షణ బృందంలో ధీరజ్, రమ్య (ఏఐ ట్రైనర్లు), రామస్వామి, మనోజ్, దినేష్ (రోబోటిక్స్ ట్రైనర్లు) పాల్గొన్నారు.పాఠశాల విద్యాశాఖ నుంచి ఎంఈవో మల్లేశం, డీఆర్‌పీ రవీందర్ రెడ్డి, సీఆర్‌పీ శ్రీలత, ప్రధానోపాధ్యాయుడు రాంబాబు తదితరులు సహకారం అందించారు. 'సూపర్ సమ్మర్' కార్యక్రమం గ్రామీణ మరియు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో సాంకేతిక అవగాహన పెంపొందిస్తూ, భవిష్యత్ డిజిటల్ ప్రపంచానికి వారిని సిద్ధం చేసే వినూత్న ప్రయత్నంగా నిలుస్తోంది.

## తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి

**మొదటి పేజీ తరువాయి....**
ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని ధాన్యాన్ని రక్షించాలన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలన్నారు. ఈ పరిశీలనలో మండల తహసిల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరడుగట్టిన కాంగ్రెస్ నేత 'జాలి'కి నామినేటెడ్ పదవి దక్కేనా?

**మొదటి పేజీ తరువాయి....**
పార్టీ కోసం అంకితభావంతో మొదటి నుండి నిబద్ధతతో పనిచేస్తున్న జాలి కమలాకర్ రెడ్డికి ఏదైనా కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలనే డిమాండ్ స్థానికంగా వినిపిస్తోంది. ఉన్నత విద్యావంతుడై అందరితోనూ సన్నిహిత సంబంధాలు ఉండి గ్రూపులకు అతీతంగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జాలి కమలాకర్ రెడ్డికి నామినేటెడ్ పదవి వచ్చేందుకు పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి సీతక్క, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు నాయని రాజేందర్రెడ్డి, కే ఆర్ నాగరాజు, కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్ బాబు తదితరులు కృషి చేయాల్సి ఉంది. కమలాకర్ రెడ్డికి పదవి కట్టబెట్టడం ద్వారా హుజురాబాద్ తో పాటు హనుమకొండ ప్రాంతాలకు ప్రాతినిత్యం ఇచ్చినట్లు అవుతుందని పలువురు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అలాగే కష్టపడి పని చేసే కార్యకర్తలను ప్రోత్సహించినట్టు అవుతుందని చెబుతున్నారు.

## సిపాయిల తిరుగుబాటు ప్రారంభ దినం

**ప్రథమ స్వాతంత్ర్య సమర చారిత్రక నేపథ్యం.**

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరే కంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘ టనే '1857 సిపాయిల తిరుగుబాటు'. బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే 'ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం', 'సిపాయిల పితూరి', 'విప్లవోద్యమం'గా చరిత్రకారులు అభి వర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్‌లో సిపాయిల తిరు గుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమర మని పేర్కొనడం జరిగింది. ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగి సింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉ త్తర గంగా మైదానం లోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగు బాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో ముగిసింది. హత్యలకు పాల్పడిన వారికి తప్ప తిరుగు బాటులో పాల్గొన్న మిగతా వారందరికీ బ్రిటిషు ప్రభుత్వం 1858 నవంబరు 1 న క్షమాభిక్ష మంజూరు చేసింది. యుద్ధం ముగిసినట్లు ప్రకటించినది మాత్రం 1859 జూలై 8 నే.

**తిరుగు బాటుకు ముఖ్య కారణం...**

1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకు లు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫిల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగిం చాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యా పించాయి. ఆవు హిందువులకు పవి త్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబ ట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తర కం తుపాకులు ఇంగ్లండ్‌లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి.

## స్వీయ గణనలో అందరూ పాల్గొనాలి

**మొదటి పేజీ తరువాయి....**
పూర్తిగా గోప్యం గా ఉంచబడతాయని, జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించబడతా యని స్పష్టం చేశారు. ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. నేడు ఒక్క రోజే అవకాశం ఉన్నందున జగిత్యాల జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

**-కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు**



**చురకలు ప్రతినిధి కోరుట్ల మే 09** : కోరుట్ల మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు శనివారం పట్టణంలోని కిరాణా దుకాణాలు కూరగాయల దుకాణాలు టిఫిన్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా వినియోగంలో ఉన్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకొని రూ.10,200 జరిమానా విధించారు అలాగే వ్యాపారులకు బట్ట సంచుల వినియోగంపై అవగాహన కల్పించారు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని దుకాణదారులు వెంటనే లైసెన్స్ పునరుద్ధరణ చేసుకోవాలని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను పూర్తిస్థాయిలో నిషేధించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై భారీ జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే దుకాణాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు ట్రేడ్ లైసెన్స్ లేని వ్యాపారులు వెంటనే లైసెన్స్ పొందాలని సూచించారు వ్యాపార కార్యకలాపాల ద్వారా వెలువడే చెత్తను తడి పొడి హానికర చెత్తగా వేర్వేరుగా వర్గీకరించి



మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు నిబంధనలు పాటించని వారిపై SWM-2019 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు రాజేంద్రప్రసాద్ ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ రికార్డ్ అసిస్టెంట్ జగదీష్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ మహేష్ జవాన్లు విష్ణువర్ధన్ తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వయోవృద్ధుల చట్టంపై అవగాహన సదస్సు

**-సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు హన్మంత్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు**
**-మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 9** : తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం పై వయోధికులకు, వారి కొడుకులు, కోడళ్ళకు,వివిధ సంఘాల ప్రతినిధులకు సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరిఅశోక్‌కుమార్ అవగాహన కల్పించారు.సీనియర్ సిటిజెన్స్ జిల్లా సమావేశ మందిరంలో శనివారం జరిగిన ఈ సదస్సులో సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సీ. హన్మంత్ రెడ్డి 63వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సంఘాల మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు. అనంతరం ఈ సదస్సు కు,వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులైన తల్లి దండ్రులను పోషించకుండా నిరాదరిస్తే చట్టప్రకారం వారికి ఆరు మాసాల జైలు శిక్ష, జరిమానా విధించుటకు,వారు పొందిన ఆస్తిని తిరిగి తల్లి దండ్రుల పేరిట పట్టా మార్పిడికి వీలుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సీ హన్మంత్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాథం,ధర్మపురి సీ.డి.పి.ఓ.బి.వాణిశ్రీ,సీనియర్ సిటిజెన్స్ జిల్లా సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, ఉపాధ్యక్షులు ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.సత్యనారాయణ,ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కండ్ల గంగాధర్,గొల్లపల్లి అధ్యక్షులు వీరారెడ్డి,కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం,బుగ్గారం అధ్యక్షులు దుబ్బేష్,జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి. రాజేశ్వర్,బీసీ మహిళా సంఘాల జిల్లా నేతలు గంగము జలజ, శ్రీమంజరి,సింగం పద్మ,వివిధ సంఘాల నాయకులు సయ్యద్ యూసుఫ్,వజీర్, ప్రసాద్,కొండాపూర్ యాకుబ్ హుస్సేన్, పుప్పాల నర్సింగా రావు, నారాయణ, బండారి ముత్తయ్య,అసిఫ్ ఖాజా, బాలయ్య, పుత్రయ్య సీనియర్ సిటిజెన్ల, పెన్షనర్ల, బీసీ జేఏసీ, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు బ్లూ ఆర్మీ ఉద్యమం



**చురకలు విలేకరి, కోరుట్ల, మే 9 :** కోరుట్ల పట్టణంలో బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభ కరపత్రాన్ని అంబేద్కర్, పూలే వాదులు ఘనంగా ఆవిష్కరించారు. పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద అఖిలపక్ష ప్రజా సంఘాలు,అంబేద్కర్ వాదులు కలిసి ఈనెల 15న ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో నిర్వహించనున్న బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బహుజన రాజ్య స్థాపనే లక్ష్యంగా బ్లూ ఆర్మీ సంస్థను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ ఉద్యమానికి అన్ని కుల సంఘాలు,ప్రజాసంఘాలు, అంబేద్కర్ వాదులు,సామాజిక న్యాయం కోరుకునే ప్రతివర్గం సహకరించాలని పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 15న నిర్వహించనున్న ఆవిర్భావ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సమాజ్ వాది పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యునైటెడ్ ముస్లిం మైనార్టీ రైట్స్ ఆర్గనైజేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ముజాహిద్ మాట్లాడుతూ అకుంఠిత దీక్షతో అనేక ఉద్యమ సంఘాల్లో పనిచేసిన నిస్వార్థ నాయకులు ఈ సంకల్పానికి పూనుకోవడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్ తరాలకు బహుజన పితామహుల ఆశయాలను చేరవేసే దిశగా ఈ బ్లూ ఆర్మీ ఉద్యమం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు ఈలక్ష్యాన్ని స్వీకరించి ఆశీర్వదించాలని కోరారు. ఈనెల 15న జరగనున్న బ్లూ ఆర్మీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని మొహమ్మద్ ముజాహిద్ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, అంబేద్కర్ సంఘాల నాయకులు భూపెల్లి నాగేష్, శోభన్, రాజ గంగారాం, నిర్వాహకులు రాజేష్ రక్షక్, బొబ్బిలి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన వారి ధాన్యాన్ని మిల్లుకు తరలించాలి

**-జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ లత**



**చురకలు విలేఖరి ఇబ్రహీంపట్నం మే (09) :** కొనుగోలు చేసిన వారి ధాన్యన్ని మిల్లుకు తరలించాలని జగిత్యాల జిల్లా అధనపు కలెక్టర్ లత అన్నారు. ఇబ్రహింపట్నం మండలం లోని అమ్మక్కపేట , డబ్బ, ఎర్రపూర్ గ్రామలలో కొనుగోలు కేంద్ర లను సందర్శించి, యఫ్ ఎ క్యు అనుసరించి కొనుగోలు చేసిన వారి ధాన్యాన్ని వెంకటే సంబదిత రైస్ మిల్ కు పంపలన్నారు, తెమ శాతం వచ్చిన వరి దాన్యాన్ని వెంటనే సంబదిత రైస్ మిల్ కు పంపుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వర ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ ప్రసాద్, నాయబ్ తహసిల్దార్ సిసి ఉమాపతి ఆర్ ఐ లు రెవంత్ రెడ్డి, రమేష్ సంబంధిత జిపిఓ లు, సిబ్బంది, సెంటర్ ఇంచార్జి లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదెలు మృతి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9 :** మండలంలోని రామయ్యపల్లి గ్రామంలో విద్యుత్ వైరు తెగిపడి గ్రామానికి చెందిన అట్టం నరసయ్య, పాల గోకుల లింగయ్య లకు చెందిన రెండు గేదెలు మృతి చెందాయి. మృతి చెందిన గేదెల విలువ సుమారు లక్ష 20వేలు ఉంటుంది. సంఘటనా స్థలాన్ని పశు వైద్యాధికారి దుంపల వేణుగోపాల్ . మృతి చెందిన రైతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని రామయ్యపల్లి సర్పంచ్ రవీందర్ కోరారు.

## హామీని నిలుపుకుంటున్న కౌన్సిలర్




**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9 :** ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ ప్రజలకు చేరువ అవుతున్నారు. 13వ వార్డు అభ్యర్థి గా పోటీ చేసిన సమయంలో చిపిరిశెట్టి రాజేష్ వార్డు పరిధిలో ఏ ఆడబిడ్డ వివాహం జరిగిన మేనమామ కట్నం గా 5016 రూపాయల ఇస్తానని చెప్పి అమలు చేస్తున్నారు. శనివారం వార్డు పరిధిలో ఇమ్మడి గోమతి - రాజేందర్ మరియు కాశెట్టి గంగలక్ష్మి- సంతోష్ కుమార్‌ల వివాహానికి హాజరై మేనమామ కట్నంగా 5016 రూపాయలు చొప్పున అందజేశారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చురకలు విలేకరి, జగిత్యాల, మే 9 :** జగిత్యాల 33/11 కెవి టౌన్ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ దృష్ట్యా ఆదివారం ఉదయం 09:00 గంటల నుండి ఉదయం 10:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని అధికారులు తెలిపారు. జగిత్యాల పట్టణంలోని రాంబజార్, పురాణిపేట, ఎలిజి రామ్ లాడ్జ్ ఏరియా,అంగడి బజార్, యావర్ రోడ్డు, మార్కెట్ బ్యాక్ సైడ్ ఏరియా, కృష్ణనగర్, ఆరవిందనగర్, మార్కండేయ టెంపుల్ ఏరియా, టాక సంధి, సాయిరాం నగర్, కరీంనగర్ రోడ్డు, గోవింద్ పల్లి, గణేష్ టెంపుల్ ఏరియా, బైపాస్ రోడ్డు, శ్రీరాం నగర్, వెంకటాద్రినగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని అధికారులు తెలిపారు.

# ప్రధాని మోడీ సభను విజయవంతం చేయాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9 :** ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేయాలని ధర్మపురి బిజెపి నాయకులు కోరారు. శనివారం ధర్మపురి మండలంలోని రాజారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ధర్మపురి మండల అధ్యక్షులు కమలాపూర్ సర్పంచ్ కుమ్మరి తిరుపతి ఆధ్వర్యంలో మండల స్థాయి ముఖ్య సమావేశంజరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, నేడు జరుగనున్న భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు ధర్మపురి మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, దేశాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు.అలాగే భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ప్రముఖ న్యాయవాది మరియు పార్టీ సీనియర్ నాయకులు ఓరగంటి చంద్రశేఖర్ ని ఈ సందర్భంగా ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. పార్టీ పట్ల ఆయన చేస్తున్న సేవలు, దళిత సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న విధానం ప్రశంసనీయమని నాయకులు కొనియాడారు. ఓరగంటి చంద్రశేఖర్ మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ సామాజిక న్యాయం, దళితుల సాధికారత కోసం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని తెలిపారు. దళితులు, బీసీలు, గిరిజనులు మరియు బలహీన వర్గాల అభ్యున్నతే బీజేపీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ సమావేశంలో రంగు శ్రీధర్, కామెరాప్రభాకర్, ఉయ్యాల వెంకటేష్, కొడగంటి కిరణ్, గడ్డం శంకర్ ,అనుమల్ల శంకర్, సిర్ప సంతోష్,మొగిలి మల్లేష్, బత్తిని రాజన్నసింగం శంకర్,గట్ల రాకేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకం

**-మెట్‌పల్లి డిఎస్పి రాములు**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 9 :** నేరాల నియంత్రణలో, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకమని మెట్పల్లి డిఎస్పి రాములు అన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ పోలీసింగ్ కార్య క్రమాలలో భాగంగా శనివారం మెట్పల్లి డీఎస్పీ రాములు మేడి పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోరుమల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన 16 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ గ్రామ భద్రతలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తా యని తెలిపారు.నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు,ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో సీసీ కెమెరాలు పోలీసులకు ఒక శక్తివంత మైన ఆయుధంలా మారాయని పేర్కొ న్నారు.ఏదైనా నేరం జరిగినప్పుడు దానిలో పాల్గొన్న నిందితులను



గుర్తించడంలో సీసీ కెమెరాల ఫుటేజ్ కీలకంగా ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామంలో జరిగే చిన్న చిన్న సంఘటనల నుండి పెద్ద ఘటనల వరకు ప్రతి అంశాన్ని సీసీ కెమెరాల ద్వారా తక్షణమే గుర్తించే అవకాశం ఉంటుందని తెలిపారు.సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేస్తూ ప్రజలకు నిరంతర భద్రతను అందిస్తాయని, నేరాలను తగ్గించడంలో మరియు అనుమానాస్పద కార్యకలాపాలను ముందుగానే గుర్తించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని వివరించారు.ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ భద్రత కోసం సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు.పోలీసులకి ప్రజల సహకారం తోడైతేనే శాంతి భద్రతలు మరింత బలపడతాయని,సాంకేతిక పరిజ్ఞానం వినియోగం ద్వారా నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని డీఎస్పీ పేర్కొన్నారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. యువత గంజాయి వంటి మాదకద్రవ్యా లకు దూరంగా ఉండాలని, గంజాయి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సి.ఐ లక్ష్మీనా రాయణ, ఎస్ఐ శ్రీధర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ఘనత

**-విద్యార్థులను ఘనంగా సన్మానించిన గ్రామ పంచాయతీ**

**చురకలు విలేకరి,మెట్పల్లి, మే 9 :** పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించడం అటు విద్యార్థులకు ఉత్సాహాన్ని, ఇటు గ్రామానికి గర్వకారణమని వెల్లుల్ల గ్రామ సర్పంచ్ గుడూరు తిరుపతి పేర్కొన్నారు. శనివారం మెట్పల్లి మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 500కు పైగా మార్కులు సాధించిన 18 మంది విద్యార్థులకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో




అభినందన సభ నిర్వహించారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలకు హాజరైన 47 మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించగా, అందులో 18 మంది 500కు పైగా మార్కులు సాధించడం, పాఠశాలకు చెందిన విద్యార్థి 563 మార్కులతో మండల స్థాయిలోనే రెండవ స్థానాన్ని కైవసం చేసుకుని గ్రామానికి అలాగే పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. విద్యార్థుల విజయం వెనుక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని సర్పంచ్ కొనియాడారు. విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రైవేటుకు ధీటుగా రాణించడం సంతోషకరం. ఇదే పట్టుదలతో ఉన్నత చదువుల్లోనూ రాణించాలని సర్పంచ్ గూడూరు తిరుపతి కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖరరెడ్డి, పంచాయతీ కార్యనిర్వాహనాధికారి నారాయణ, గ్రామ పాలనాధికారి నాగరాణి, రాజేశం పాల్గొన్నారు. అలాగే వార్డు సభ్యులు హరీష్, రాజారెడ్డి, రాజు, భూమేష్‌తో పాటు ఉపాధ్యాయులు రవీందర్, జగదీశ్వర్, కొమురయ్య, కవిత, సరస్వతి, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**-ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు**



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం,మే 9 :** వేసవికాలంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని ఇబ్రహీంపట్నం మండల విద్యాధికారి బండారి మధు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి విజ్ఞాన శిబిరాన్ని 11నుంచి 15 రోజులపాటు ఈ శిబిరం నిర్వహించ బడుతుందన్నారు. మండలంలోని గ్రామాల్లోని 6వ తరగతి నుంచి 9వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.ఈ క్యాంపులో చిత్రలేఖనం,కథలు చెప్పడం, యోగ సాధన, ధ్యానం, ఇండోర్ గేమ్స్ వంటి పలు అంశాలపై ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

**-కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు**



**చురకలు విలేకరి,ఇబ్రహీంపట్నం,మే 9 :** ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి,వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు అన్నారు.ఇబ్రహీంపట్నం మండలం గోధూర్ గ్రామానికి చెందిన 12 మంది లబ్ధిదారులకు రూపాయల 4,13,500-/- రూపాయల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గోదూర్ గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు తీసుకొస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బండి రాజేష్,ఉప సర్పంచ్ ఓంకారి లక్ష్మణ్ .గ్రామ ప్రజలు. కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు విలేకరి, వెల్గటూర్, మే 9 :** కొనుగోళ్లలో వేగం పెంచి సకాలం లో కొనుగోళ్ళను పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వెల్గటూర్ మండలంలోని శాఖాపూర్ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం కలెక్టర్ సత్య ప్రసాద్ సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం రాశులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ... ధాన్యం కొనుగోలు లో వేగం పెంచి పూర్తి చేయాలని కోరారు. మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించాలని లారీలు ఇబ్బంది ఉంటే ట్రాక్టర్ ల ద్వారా ధాన్యాన్ని సమీప మిల్లులకు పంపించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు సకాలంలో.ట్యాబ్ ఎంట్రీ చేసి వారి ఖాతాలో డబ్బులు జమ అయ్యేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వేగంగా రైస్ మిల్లులకు చేరేలా సెంటర్ ఇంచార్జ్ లు ప్రత్యేక బాధ్యత తో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆర్ శేఖర్,ప్యాక్స్ చైర్మన్ గోలి రత్నాకర్,డిటీసీఎస్ స్వామి, ఆర్ ఐ రాం రెడ్డి,కార్యదర్శి పూర్ణ చందర్,సెంటర్ ఇంచార్జి వదాకాపురం సంతోష్,సిబ్బంది అనిల్ తదితరులు ఉన్నారు.

# అంగవైకల్యం కాదు... అమ్మ ప్రేమే వారికి బలం

**- పుట్టుకతో అంగవైకల్యం... 22 ఏళ్లుగా కంటికి రెప్పలా సంరక్షణ**
**- తల్లుల దినోత్సవం సందర్భంగా భావోద్వేగంగా మారిన దంపతులు**
**- ప్రేమ,త్యాగానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన తల్లి**
**- ఆడపిల్లలు భారముకాదని చాటుతున్న తల్లిదండ్రులు**







**చురకలు, విలేఖరి,ముస్తాబాద్, మే 09 :** "పుట్టిన రోజు నుంచి మా పిల్లలు నడవలేకపోయినా... మా జీవితానికి వాళ్లే వెలుగు"అని కన్నీటి కళ్లతో చెబుతున్నారు తల్లి తండ్రి పల్లె మాధవి--నర్సాగౌడ్ దంపతులు.వీరికి జన్మించిన కవల పిల్లలు భవాని,శివాని పుట్టుకతోనే అంగవైకల్యంతో జన్మించారు.ప్రస్తుతం వారికి 22 సంవత్సరాలు.కానీ చిన్ననాటి నుంచి ఇప్పటి వరకు ప్రతి పనికీ తల్లిదండ్రులపైనే ఆధార పడుతున్నారు.ఇతర పిల్లల్లా పరుగులు తీయకపోయినా...తమ కూతుళ్ల నవ్వే తమకు బలం అంటున్నారు తల్లిదండ్రులు.చిన్నప్పటి నుంచి ఎన్నో ఆస్పత్రులు తిరిగినా,చికిత్సలు చేయించినా పెద్దగా మార్పు రాలేదని చెబుతున్నారు.అయినప్పటికీ ఎప్పుడూ నిరాశ చెందకుండా పిల్లలను అల్లారు ముద్దుగా చూసుకుంటూ జీవితం కొనసాగిస్తున్నారు.

**"మా కూతుళ్లు దేవుడిచ్చిన వరం"...**

"ఎంతో మంది 'ఇంత కష్టం ఎలా పడుతున్నారు'అని అడుగుతారు.కానీ మా పిల్లలు మాకు భారమేమీ కాదు. వాళ్లు లేకపోతే మా ఇల్లు వెలితిగా మారిపోతుంది"అని తల్లి మాధవి భావోద్వేగానికి గురయ్యారు."వాళ్లు ఒక్కసారి నవ్వితే మా కష్టం అంతా మరిచిపోతాం.జీవితాంతం వాళ్లకు అండగా ఉంటాం"అని తండ్రి నర్సాగౌడ్ చెప్పారు.

**ప్రతి రోజు ఓ పరీక్షే...**

భవాని,శివానిలను చూసుకోవడం కోసం తల్లిదండ్రులు తమ వ్యక్తిగత జీవితాన్నే అంకితం చేశారు.రోజువారీ పనుల నుంచి ఆరోగ్య సంరక్షణ వరకు ప్రతి విషయం ఎంతో జాగ్రత్తగా చూసుకుంటున్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పిల్లల విషయంలో ఎక్కడా రాజీపడటం లేదని గ్రామస్థులు చెబుతున్నారు.

**తల్లిదండ్రుల ప్రేమకు నిలువెత్తు ఉదాహరణ...**

సమాజంలో కొందరు ఆడపిల్లలను భారంగా భావిస్తున్నవేళ... అంగవైకల్యంతో ఉన్న ఇద్దరు కూతుళ్లను అపారమైన ప్రేమతో చూసుకుంటున్న ఈ దంపతులు ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. తల్లిదండ్రుల ప్రేమకు అడ్డులు ఉండవని,నిజమైన మాతృత్వం అంటే ఏమిటో మాధవి నిరూపిస్తు న్నారని గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు.

**తల్లిప్రేమే పిల్లలకు ప్రపంచం...**

తల్లుల దినోత్సవం అనేది కేవలం ఒక వేడుక మాత్రమే కాదు... పిల్లల కోసం జీవితాన్ని అంకితం చేసే ప్రతి తల్లి ప్రేమను గుర్తు చేసుకునే రోజు. భవాని--శివానిల కోసం ప్రతి క్షణం త్యాగం చేస్తున్న మాధవి వంటి తల్లులు సమాజానికి నిజమైన స్ఫూర్తి.


# అభివృద్ధికి సహకరించండి

**-రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా బైపాస్ రోడ్డు**
**-12.1 కిలోమీటర్ల దూరంతో 82 కోట్లతో బైపాస్ రోడ్డు నిర్మాణం**
**-ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 9 :** పెద్దపల్లి మండలం పెద్దకల్వల ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో రూ. 82 కోట్లతో నూతనంగా నిర్మించే బైపాస్ రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో మరియు అధికారులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి సహకరించాలని పార్టీలకు అతీతంగా బైపాస్ రోడ్డు నిర్మాణానికి మద్దతు ఇవ్వాలని కోరారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి నియోజకవర్గానికి రూ. 82 కోట్లతో బైపాస్ రోడ్డు మంజూరు చేయడం శుభ సూచకం అని పెద్దపల్లి నియోజక వర్గాన్ని అన్ని రకాల అభివృద్ధి గౌరవ మంత్రుల సహకారంతో చేయడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లిలో ఎన్నడు లేని విధంగా బస్సు డిపో,జిల్లా కోర్టు భవనం,డబల్ లైన్ రోడ్ల నిర్మాణాలు,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ,మినీ ట్యాంక్ బండ్ల నిర్మాణాలు, బ్యాడ్మింటన్ కోర్టులు, నూతన వాటర్ ట్యాంకుల నిర్మాణాలు, సెంట్రల్ లైటింగ్లు,మండలాల నుండి జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గాన్ని సులభతరం చేసే దిశగా డబల్ రోడ్డులు,దేవాలయాల అభివృద్ధి మరియు అనేక రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మరియు పెద్దపల్లి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దుతున్నామని అలాగే అమృత్ పథకం ద్వారా మంచి నీటి ట్యాంకులను నిర్మిస్తూ ప్రజల అవసరాలను తీస్తున్నామని గుర్తు చేశారు.పెద్దపల్లి మండలం పెద్దకల్వల నుండి నిట్టూరు, చందపల్లి మీదుగా అప్పన్నపేట వరకు 12 కిలో మీటర్ల మేరకు డబల్ లైన్ రోడ్డుతో పాటు సెంట్రల్ లైటింగ్ తో కూడిన బైపాస్ రోడ్డు నిర్మాణానికి ఈరోజు పనులు ప్రారంభించుకోవడం ఆనందదాయకం అని అన్నారు. బైపాస్ రోడ్డు నిర్మాణానికి ప్రజలందరూ సహకరిస్తూ అభివృద్ధిలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ అధికారులు, స్థానిక సర్పంచు, గ్రామ పాలకవర్గం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు. డైరెక్టర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికలు



**చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 9 :** బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై శనివారం మండలంలోని బండలింగపూర్ గ్రామానికి చెందిన సుమారు 30మంది యువత బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే సంజయ్ పార్టీ కార్యాలయంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ గత పదేళ్ళలో బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని యువత పార్టీలో చేరుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండ నుండి వచ్చాక చల్లటి నీరు త్రాగకూడదు

**-ప్రముఖ వైద్యులు డాక్టర్ మోయిన్ పాషా**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 9 :** ఎండలో నుండి వచ్చాక చల్లని నీరు త్రాగకూడదని ప్రముఖ ఫిజీషియన్ ఎండి మోయిన్ పాషా అన్నారు. ఈ మేరకు ఎండల తీవ్రతపై ఆయన మాట్లాడారు. ఎండ నుండి వచ్చిన తర్వాత మీరు తాగినచో రక్తనాళాలు అకస్మాత్తుగా పూజించకపోవడం దీంతో రక్త పోటు పెరగడం రక్తప్రసరణ తగ్గే అవకాశం ఉంటుందని తెలిపారు. జీర్ణ సమస్యలు పెరిగి ఉబ్బరం అజీర్ణం కడుపునొప్పి రావచ్చునని స్పష్టం చేశారు. అలాగే గొంతు ఇన్ఫెక్షన్ పెరుగుతుందని గొంతు ఇరిగేటి పెరిగి దగ్గు లేదా గొంతు నొప్పి వచ్చే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే తలనొప్పి లేదా మైగ్రేన్ వస్తుందని శరీర ఉష్ణోగ్రత సమతుల్యత దెబ్బతింటుందని మీరసం లేదా వాంతుల భావన కలిగించవచ్చని తెలిపారు. ఎండ నుండి వచ్చిన తర్వాత సాధారణ మీరు తాగడం మంచిదని డాక్టర్ మోహిన్ పాషా తెలిపారు. శరీర ఉష్ణోగ్రత సమతుల్యత దెబ్బతింటుందని ఇది శరీర సహజ సీతలీ కర్ణ ప్రక్రియను ప్రభావితం చేసే అలసట నీరసం లేదా వాంతులు భావన కలిగించవచ్చునని తెలిపారు.

## రైల్వే ట్రాక్ పై యువకుని ఆత్మహత్య

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 9 :** బెల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గల రైల్వే ట్రాక్ పై శనివారం ఇరుగుల చరణ్ (17) అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా నాగారం గ్రామానికి చెందిన వాడిగా ఎల్లంపల్లి రైల్వే పోలీసులు గుర్తించారు. జి ఆర్ పి హెడ్ కానిస్టేబుల్ కె. తిరుపతి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## రోహిత జ్ఞాపకార్థం గ్రంథాలయానికి బుక్స్ అందజేత

**-సివిల్ సర్వీసెస్ మెటీరియల్ అందజేసిన తల్లి సునంద**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 9 :** చదువులో ఎంతో ముందుండే యువతి అనుకోని ప్రమాదంలో మృతి చెందిన సంఘటనతో ఆ కుటుంబం పూర్తిగా కృంగిపోయింది. ఎంతో ఉన్నతమైన స్థానానికి ఎదగాల్సిన కన్న కూతురు మరణ వార్త తెలిసిన వెంటనే పాతవి ఆవేదనకు అంతే లేకుండా పోతుంది. వివరాల్లోకి వెళితే మంథని ఆర్డీవో ఆఫీస్ లో డిప్యూటీ తాసిల్దార్ హోదాలో విధులు నిర్వహిస్తున్న మారుపాక సునందకు ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. వారిలో పెద్ద కుమార్తె సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తుండగా రెండవ కుమార్తె రోహిత సైతం సాఫ్ట్వేర్ కంపెనీలో మంచి ఉద్యోగంలో స్థిరపడింది. డ్యూటీ కి స్కూటీ పై బయలుదేరుతున్న రోహిత బస్సు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎప్పటికైనా సివిల్స్ లో మంచి ర్యాంకు సంపాదించాలని ఉద్దేశంతో సివిల్స్ స్టడీ మీరు మెటీరియల్ తెచ్చుకుని ఇంట్లోనే ప్రిపేర్ అవుతుండేది. అనుకోకుండా దుర్మార్గం పాలైన రోహిత స్టడీ మెటీరియల్ మొత్తాన్ని మంథని గ్రంథాలయంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండాలని ఆమె తల్లి సునంద, అక్క హర్షితలు లైబ్రేరియన్ మౌళికి అందజేశారు. ఈ సందర్భంగా సునంద మాట్లాడుతూ మంచి భవిష్యత్తు ఉన్న తన కూతురు మరణం తమను ఎప్పుడు బాధిస్తుందని, సివిల్స్ లో మంచి ర్యాంకు సంపాదించాలనే ఉద్దేశంతో సివిల్స్ స్టడీ మెటీరియల్ ద్వారా ప్రిపేర్ అవుతుండేదని తన కూతురు లక్ష్యాన్ని సాధించడంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ బుక్స్ ను గ్రంథాలయంలో అందజేసినట్లు తెలిపారు. అలాగే తన కూతురు కోరిక మేరకు రెండు కళ్ళను కూడా దానం చేసినట్లు ఆమె వివరించారు.

# తూకం వేసిన ధాన్యం మిల్లులకు తరలించాలి

**-టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-రగుడు ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ**



**చురకలు ప్రతినిధి,సిరిసిల్ల, మే 09 :** ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల నుండి సేకరించి తూకం వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించేలా చూడాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.శనివారం సిరిసిల్ల మున్సిపల్ పరిధి రగుడులో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రంలో రైతుల సౌకర్యార్థం కల్పించిన సౌకర్యాలు, దిగుబడి వివరాలు, హమాలీల గురించి ఆరా తీశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చిన వెంటనే జాప్యం చేయకుండా తూకం వేయాలని, అందుకు సరిపడా హమాలీలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. స్థానిక రైతులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం తడవకుండా సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పూర్తయింది అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ధాన్యం తరలించేందుకు వాహనాల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాక్టర్ల ద్వారా ధాన్యం తరలించే అవకాశం ఉందని, జాప్యం చేయకుండా తరలించాలని, మిల్లుల్లో ధాన్యం బస్తాలు త్వరగా అన్ లోడ్ అయ్యేలా పర్యవేక్షణ చేయాలని అధికారులకు సూచించారు.తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, మేనేజర్ నరసింహ, వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తహసీల్దార్ జయంత్, తదితరులు ఉన్నారు.

# నేటితో ముదిగనున్న స్వీయ జనగణన

**-ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 09 :** స్వీయ జనగణనలో ఒక్క రోజే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. 2027 జనగణనలో భాగంగా ఆన్‌లైన్ ద్వారా స్వీయ గణన చేసుకునేందుకు ఈ నెల 10వ తేదీ వరకు మాత్రమే అవకాశం ఉన్నదని తెలిపారు.ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకునే ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. https://se.census.gov.in అనే వెబ్‌సైట్ ద్వారా ఇంటి వద్ద నుండే సులభంగా స్వీయ గణన నమోదు చేసుకోవాలని అన్నారు. మొబైల్ ఫోన్ ద్వారానే ఈ ప్రక్రియ పూర్తి సులభంగా నమోదు చేయవచ్చని, నచ్చిన భాషను ఎన్నుకొని వివరాలు నమోదు చేయాలని తెలిపారు.గత నెల 26వ తేదీ నుండి ప్రారంభమైన స్వీయగణన ఆన్లైన్ నమోదు కార్యక్రమం ఈ నెల 10వ తేదీతో ముగుస్తుందని స్పష్టంచేశారు. జనగణన ప్రక్రియలో భాగంగా స్వీయ గణన,అనంతరం గృహాల లెక్కింపు, తదుపరి పూర్తి జనగణన నిర్వహిస్తారని వివరించారు. ఈ నెల 11వ తేదీ నుండి ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి హౌస్ లిస్టింగ్ చేపడతారని తెలిపారు. దేశ ప్రణాళిక,భవిష్యత్ అభివృద్ధి, వనరుల పంపిణీకి జనగణన కీలకమని కలెక్టర్ తెలిపారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్నవారు కూడా తమ ప్రస్తుత నివాసం నుండే వివరాలు నమోదు చేసుకోవచ్చని సూచించారు.జనగణన సందర్భంగా అందరూ తమ కుటుంబానికి సంబంధించిన పూర్తి వివరాలను ఖచ్చితంగా అందించాలని కోరారు.ఈ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని,జనాభా లెక్కలకు మాత్రమే ఉపయోగించ బడతాయని స్పష్టం చేశారు.ఆన్లైన్ నమోదు తదుపరి ఎన్యుమరేషన్ ఐడి వస్తుందని, అట్టి నంబర్ ఆధారంగా ఎన్యుమరేటర్లు ఇంటికి వచ్చినప్పుడు ప్రక్రియ త్వరగా పూర్తవుతుందని తెలిపారు. ఒక్క రోజే అవకాశం ఉన్నందున జిల్లా ప్రజలందరూ స్వీయ గణనలో పాల్గొనాలని ఆయన సూచించారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎవరు దద్దమ్మనో తెలుసు

**-నువ్వు దద్దమ్మవు**

**-నువ్వు సొటవు**

**-ఇప్పటికైన చిల్లర మల్లరా మాటలు మానుకో**

**-అధికారం కోల్పోయినప్పటికీ నీ అహంకారం తగ్గలేదు**

**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 09 :** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎవరు దద్దమ్మనో తెలుసు నువ్వు దద్దమ్మవు ,,,,నువ్వు సొటవు,,,,,,ఇప్పటికైన చిల్లర మల్లరా మాటలు మానుకో,,,,,అధికారం కోల్పోయినప్పటికీ నీ అహంకారం తగ్గలేదని సిరిసిల్ల శాసనసభ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాజీమంత్రి సిరిసిల్ల శాసనసభ్యులు కేటీ రామారావును ఉద్దేశించి ఘాటుగా విమర్శించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని మంత్రిగా నువ్వు దోసుకుంటే ఈ ప్రాంతంలోని నీ మంది మాగాదులు దోసుకోవడానికి నువ్వు తెరలేపినావు ఈ ప్రాంతానికి తొమ్మిదిన్నర సంవత్సరాలు మంత్రిగా నువ్వు ఒరగబెట్టింది ఏమీ లేదని 17 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ నీ బాధ్యత నెరవేర్చిన పాపాన పోలేదన్నారు. ఎంతసేపు గాలి మాటలు మాట్లాడుకుంటూ ఎదుటి వారిపై విమర్శలు చేస్తూ వస్తున్నారే తప్పా నువ్వు చేసింది ఏమీ లేదన్నారు అధికారం కోల్పోయి పిచ్చి పట్టి ఓ చవటలాగా ఓదద్దమ్మ లాగా ఓ సన్నాసి లాగా మాట్లాడుతున్నవ్ సిరిసిల్ల ప్రాంత ప్రజలు నీ మాటలు ఎవరు ఎప్పుడూ కూడా నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వీర్నపల్లి మండలంలోని వన్పల్లి హనుమాయి చెరువు మద్దిమల్ల రాయిని చెరువును పట్టించుకున్న పాపాన పోలేదని తొమ్మిదవ ప్యాకేజీ కాలువ ద్వారా వచ్చే నీటితో రాయిని చెరువును నింపితే ఈ ప్రాంతం అంతా సస్య శ్యామలం అవుతుందన్నారు.ఇప్పటి దాకా ఆగ మేఘాల మీద గాలి మోటర్ మీద వచ్చి గాలిమీటర్ మీద పోయినవ్ ఇప్పటిదాకా గాలి మాటలు మాట్లాడు కుంటూ గాలి బతుకు బతికినావు ఇక్కడి ప్రజల అందరిని గాలిలో లేపినవ్ అని ఆయన తీవ్రంగా మండిపడ్డారు. విలేకరుల సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూత శ్రీనివాస్ గౌడ్ ఏఎంసీ చైర్మన్ రామ్ రెడ్డి నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రకాష్ నాయక్ పని రామకృష్ణ తిరుపతి యాదవ్ తదితరులు ఉన్నారు.

## ఉచిత వేసవి శిబిరం 2026 సద్వినియోగం చేసుకోవాలి

**చురకలు విలేకరి,జగిత్యాల,మే 9 :** ధరూర్‌క్యాంప్‌లోని పీఎం శ్రీ జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో 11 .5 .2026 నుండి 25 .5. 2026 వరకు ఉచిత వేసవి శిబిరం నిర్వహించబడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి వెల్లడించారు.ఈ వేసవి శిబిరంలో 100 మంది విద్యార్థులకు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంది.ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. 11.5.2026 రోజున తల్లిదండ్రుల అంగీకార పత్రంతో రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులకు మాత్రమే ఈ ఉచిత వేసవి శిబిరంలో పాల్గొనే అవకాశం ఉంటుంది.ప్రతిరోజు ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు శిబిరం నిర్వహించబడును.ఈ శిబిరంలో విద్యార్థులకు సృజనాత్మకత, లైవ్ స్కిల్స్, ఇండోర్ గేమ్స్,స్టోరీ టెల్లింగ్,కుట్లు అల్లికలు, భారతీయ భాష ఉత్సవాలు, క్విజ్ పోటీలు,స్థానిక సాంప్రదాయక ఆటల పోటీలు నిర్వహించబడును. కంప్యూటర్ విద్యలో ప్రత్యేక శిక్షణను ఇవ్వబడును.ముఖ్య గమనిక విద్యార్థినీ విద్యార్థులు ఏ పాఠశాలలో చదువుతున్నప్పటికీ ఈ వేసవి శిబిరంలో ఉచితంగా పాల్గొనవచ్చు. ఉచితంగా జీవన నైపుణ్యాలు పొందుకోవచ్చును.జగిత్యాల పట్టణంలోని పరిసర గ్రామాలలోని విద్యార్థినీ విద్యార్థులు ఇట్టి సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని పాఠశాల హెచ్ ఎం అమర్ నాథ్ రెడ్డి కోరారు.

## బెల్లంపల్లిలో ఘనంగా కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతి



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, మే 9 :** బెల్లంపల్లి పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద గల ఎం సీ పీ ఐ యూ అమరవీరుల స్తూపం వద్ద శనివారం ఆ పార్టీ నాయకులు కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి 18వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయన బడుగు బలహీన వర్గాల కు అండగా నిలిచిన తీరును ప్రశంసించారు. కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డికి ఘనంగా నివాళు లర్పించారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి తన 14 ఏటనే తన గ్రామంలోని దొరల ఆగడాలపై పోరాడారన్నారు. నైజాం రజాకార్ల దౌర్జన్యాలు చూసి సహించలేక ఆనాటి ఆంధ్ర మహాసభ కార్యక్రమానికి ఆకర్షితులై వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నేతృత్వం వహించిన ఆరుగురు ప్రముఖులలో ఒకరై యావత్ తెలంగాణ సమాజానికి క్యూబా క్యాస్ట్రోగా మారారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయనది మరచిపోలేని ఘట్టమన్నారు. ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎం పార్టీలో ప్రజల కోసం ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ అనేక ప్రజా విజయాల ను ప్రజలకు అందించి కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా చట్టసభల్లో పీడిత ప్రజల పక్షాన పోరాడారని గుర్తు చేశారు. ప్రజా ఉద్యమాలకు భీమిరెడ్డి నరసింహారెడ్డి నేతృత్వం వహించిన తీరు నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కమ్యూనిస్టు ఉద్యమం సామాజిక సమస్యను, అణచివేతను గుర్తించడంలో వైఫల్యం కారణంగా అనేక ప్రజా ఉద్యమాలు బలహీనపడ్డాయని, అందుకు సామాజిక న్యాయం కోసం త్యాగం చేయాలని పిలుపునిచ్చారు. కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి కాంస్య విగ్రహాన్ని హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, నల్గొండ యూనివర్సిటీ కి భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని, ఎస్సారెస్పీ రెండో దశకు బియ్యం రెడ్డి నరసింహ రెడ్డి పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరును పలు పథకాలకు పెట్టడం వల్ల తెలంగాణ పోరాట వారసత్వాన్ని గౌరవించినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సభని రాజేంద్రప్రసాద్, నాయకులు పసులేటి వెంకటేష్ ,బెల్లంపల్లి పట్టణ కార్యదర్శి ఆరేపల్లి రమేష్, మండల కార్యదర్శి ఆరేపల్లి సతీష్, అఖిల భారత మహిళా సమాఖ్య కార్యదర్శి కాంపల్లి రాధా తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

**-ధర్మపురి డిఎస్పీ పురుషోత్తం రెడ్డి**



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 9** : బక్రీద్ పండుగ ను శాంతియుతంగా జరుపుకోవాలని జగిత్యాల డిఎస్పీ పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ధర్మపురి సర్కిల్ స్థాయి పీస్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ధర్మపురి సర్కిల్‌లోని వెల్గటూర్, గొల్లపల్లి, బుగ్గారం నుండి వివిధ మతాలు, కులాలకు చెందిన పెద్దలు, ప్రజాప్రతినిధులు మరియు పట్టణ ప్రముఖులు హాజరయ్యారు.జగిత్యాల డీఎస్పీ పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పండుగ సందర్భంగా చెక్‌పోస్టులను మరింత పటిష్టం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నియమాలు , షరతులను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.వధశాలలు కూడా అన్ని రకాల అనుమతులు,నిబంధనల ప్రకారమే నిర్వహించాలన్నారు.సోషల్ మీడియాలో మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా అవాంఛనీయ పోస్టులు, సందేశాలు ప్రచారం చేసిన వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామనర్సింహారెడ్డి మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా పశువుల రవాణా పరిమిత స్థాయిలో మాత్రమే జరగాలని సూచించారు. ధర్మపురి పట్టణంలో ఆవుల వధ పూర్తిగా నిషేధించబడిందని స్పష్టం చేశారు. అలాగే గోరక్ష కమిటీ సభ్యులు స్వచ్ఛందంగా పెట్రోలింగ్ నిర్వహించి ప్రజలకు ఇబ్బందులు కలిగించరాదని హెచ్చరించారు.ప్రభుత్వ నిబంధనలు పాటించని వారిపై గత కేసుల విషయమై చట్టపరమైన విధానాలు వివరించారు. ధర్మపురి పట్టణంలో గతంలోనుంచి కొనసాగుతున్న హిందూ-ముస్లిం ఐక్యతను ప్రతి ఒక్కరూ కాపాడాలని కోరారు.ఈ సమావేశంలో పాల్గొన్న అన్ని మతాల పెద్దలు పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని,ప్రభుత్వం మరియు పోలీసుఅధికారులు సూచించిన అన్ని నియమాలు తప్పనిసరిగా పాటిస్తామని అంగీకారం తెలిపారు. పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగుతామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో ధర్మపురి ఎస్సైలు జి. మహేష్ , ఎం. రవీందర్ , వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ , గొల్లపల్లి ఎస్సై కృష్ణసాగర్ రెడ్డి,బుగ్గారం ఎస్సైజి.సతీష్ ,ధర్మపురి మున్సిపల్‌కమిషనర్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి , గ్రంథాలయ చైర్మన్ సంగనభట్ల దినేష్ ,వెటర్నరీ వైద్యులు వేణుగోపాల్, పత్రికా ప్రముఖులు,వివిధ మతాల పెద్దలు, ప్రజాప్రతి నిధులు, పోలీసు సిబ్బంది పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

# కరీంనగర్ బంద్ ఎందుకో?



**-కాంగ్రెస్ నేత వొడితల ప్రణవ్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 9** : జిల్లాలో బిఆర్ఎస్ బిజెపి నేతలు వ్యక్తిగత విమర్శలకు దిగుతూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తున్నారని ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కరీంనగర్ బంద్ ఎందుకు నిర్వహించారని, అది ఏమైనా ప్రజలకు సంబంధించిన సమస్యా? అని ప్రశ్నించారు.ఆ రెండు పార్టీలు ఒకటే అని..ప్రజల్లో వేరువేరు అని నమ్మించేందుకు కొట్టుకుంటున్నట్టు నటిస్తున్నారని ఎద్దేవా చేశారు. వ్యక్తిగత దూషణలతో బల ప్రదర్శన చేస్తూ దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఇది మంచిది కాదని ఆయన హితవు పలికారు.పీఎంజే జ్యువలరీ కేసులో పోలీసులు విచారణ చేస్తున్నారని నిందితులను పట్టుకుంటారని ఆయన స్పష్టం చేశాడు. రైతులు ఒకవైపు ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి పరామర్శించే ఓపిక లేదా? ప్రజా సమస్యలను పట్టించుకోరా? అనవసరమైన గొడవల్లో ఆయన తలదూర్చుతున్నారని మండిపడ్డారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 22 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, సన్న వడ్లకు బోనస్ ఇస్తోందని, ధాన్యం కొనుగోలు జరుగుతున్నాయని ప్రణవ్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీదేవి భూదేవి సహిత శ్రీవెంకటేశ్వరస్వామి ప్రజలందరినీ చల్లగా చూడాలి

**-అంగరంగ వైభవంగా శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి స్థిర ప్రతిష్ట మహోత్సవం**
**-స్వామిలోరిని దర్శించుకున్న ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్రచారి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 09** : ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామంలోనీ శ్రీ వెంకటేశ్వర స్వామి శ్రీ జోడాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి స్థిర ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.శనివారం ఉదయం 7:00 గంటలకు గర్తన్యాసం 8 :05 గంటలకు శ్రీశ్రీశ్రీ మధుసూదన నంద సరస్వతీ స్వాములచే యంత్ర ప్రతిష్ట మూర్తి ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట కాలాన్యాసం పూర్ణహుతి మధ్యాహ్నం 1:00 గంటకు 108 కలశంలచే కుంబాభిషేకం మధ్యాహ్నం 3:00 గంటలకు కళ్యాణం ఆశీర్వాదం ఋతిక్ సన్మానము శ్రీ సుఖానందనాథ దీక్ష నామానికితులు బ్రహ్మశ్రీ రాచర్ల రఘురాం శర్మ ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగాయి.ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు బాలయ్యతో పాటు ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ శరవింద్‌లు స్వామిలోరిని దర్శించుకున్న ప్రభుత్వ విప్పు వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్‌రెడ్డి,ప్రొఫెసర్ డాక్టర్ శివారెడ్డి సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి,ఎల్లారెడ్డిపేట సీఐ వెంకటేశ్,ఎస్సై రాహుల్ రెడ్డి,ఏఎం సి చైర్మన్ షేక్ సబేర బేగంగౌస్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య ఏంసి వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులను ఆలయ కమిటీ వారు సన్మానించి శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చిత్రపటాలను వారికి అందజేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీ శ్రీదేవి భూదేవి సహిత శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రజలందరినీ చల్లంగా చూడాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రాష్ట్రంలో చెరువులు కుంటలు నిండి మంచి కాలం కావాలి ప్రజలందరూ ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆయన ప్రార్థించారు.పార్టీలకు అతీతంగా రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పనులు చేపడుతున్నామని సి జి ఎఫ్ నిధుల నుంచి 50లక్షలు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి మంజూరైన నిధులను ఇప్పిస్తామని తెలిపారు. సిరిసిల్ల సభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దుమాల గ్రామస్తులందరూ అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.వర్షాలు సకాలంలో పడి పాడిపంటలు సమృద్ధిగా పండాలని ఆయన కోరారు.ఎల్లారెడ్డిపేట మండలంలోని కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా పాల్గొన్న భక్తకోటికి ఆలయ కమిటీ వారు తీర్థప్రసాదాలను అన్నప్రసాదాన్ని పెద్ద ఎత్తున వితరణ చేశారు.



# ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించిన గోదావరిఖని 1 టౌన్ పోలీసులు



**-రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 9** : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శనివారం గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 5ఇంక్లైన్, రమేష్‌నగర్ తదితర ప్రాంతాల్లో గోదావరిఖని1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి,ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నిబంధనలు,రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రతి వాహనదారు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్,ఆర్‌సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్ వంటి వాహన సంబంధిత పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ ధరించడం ద్వారా ప్రమాదాల సమయంలో ప్రాణాపాయం తగ్గించుకోవచ్చని వివరించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం,సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం,మైనర్ల చేత వాహనాలు నడిపించడం వంటి ప్రమాదకర చర్యలు చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు.ప్రజలు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 09** : జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం శాఖాపూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి దాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం జగిత్యాల జిల్లాకలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మ్యాచర్ వచ్చిన దాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లర్లకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. అకాల వర్షాలను దృష్టిలో పెట్టుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా దాన్యం తడవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, దాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం చేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్,సివిల్ సప్లయ్ ఫుడ్ ఇంస్పెక్టర్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.